


తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 166 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ బుధవారం- 13 - మే - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## ఏపీకి 10, తెలంగాణకు 22 టీఎంసీలు - కృష్ణా జలాలపై కేఆర్ఎంబీ కీలక నిర్ణయం




ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని భేటీలో తెలిపిన తెలంగాణ

సాగర్‌లో ఏపీకి 10 టీఎంసీలు పోగా మిగిలిన మెత్తం నీరు తమకే చెందుతుందన్న తెలంగాణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల తాగునీటి అవసరాల మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పచ్చజెండా ఊపింది. మిగతా..2లో

## కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో

కవితపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు

విచారణకు రావాలంటూ సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సమన్లు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో మిగతా..2లో

## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు




- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు.
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు.

హైదరాబాద్, మే12 : తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు.


## బీఆర్ఎస్ నేతలతో ఐదు గంటలుగా
# కొనసాగుతున్న కేసీఆర్ భేటీ

- బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఐదు గంటలుగా కొనసాగుతోంది.
- ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు.




సిద్దిపేట: బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఐదు గంటలుగా కొనసాగుతోంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా మిగతా..2లో

## పెండింగ్ డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్




- హైదరాబాద్‌లో ఇళ్ల స్థలాలు ఉంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
- జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడి
- విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామన్న మంత్రి

హైదరాబాద్: పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని

## బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో
# సీఎం విజయ్ భేటీ

- విజయ్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన షణ్ముగం
- బలపరీక్ష నేపథ్యంలో షణ్ముగం, విజయ్ భేటీకి ప్రాధాన్యం



ఢిల్లి : తమిళనాడులో నూతనంగా ఏర్పడ్డ టీవీకే ప్రభుత్వం బలనిరూపణ చేసుకోవాల్సిన నేపథ్యంలో అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ అయ్యారు. అన్నాడీఎంకే నేత, ఎమ్మెల్యే షణ్ముగం ఇంటికి టీవీకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం విజయ్ వెళ్లి కలిశారు. అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలకు షణ్ముగం నేతృత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విజయ్‌కు మద్దతు ఇస్తామని షణ్ముగం ప్రకటించిన నేపథ్యంలో ఆయన వర్గంతో విజయ్ సమావేశమయ్యారు. బుధవారం అసెంబ్లీలో బలపరీక్ష ఉన్న నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది.

### ఏకైక ఎమ్మెల్యే కామరాజ్‌ను బహిష్కరించిన ఏఎంఎంకే

ఇదిలా ఉండగా, తమిళనాడు ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే కామరాజ్‌ను ఏఎంఎంకే నుంచి బహిష్కరించింది. మిగతా..2లో

## శబరిమల ఆచారాల్లో సంస్కరణ కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం




శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

ఈ సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ప్రజలందరూ ఏకతాటిపైకి వస్తే తాము అంగీకరిస్తామని వెల్లడి

ఢిల్లి : శబరిమలలోకి రుతుక్రమ వయసు గల మహిళలను మినహాయించడం ఒక నిషిద్ధం అవుతుందా? లేదా? అనేది అంతిమంగా వ్యక్తిగత మనస్సాక్షికి సంబంధించిన విషయమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ద్వారా ఈ పద్ధతికి సామాజిక సంస్కరణలు అవసరమని సమష్టిగా నిర్ణయిస్తే, అటువంటి సంస్కరణలను కోర్టు అంగీకరించే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది. శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళ వివక్షపై దాఖలైన పిటిషన్లు, మిగతా..2లో

## ప్రధాని అమృత్ కాలం
# దేశానికి విషంగా మారింది'

- నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన
- ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న రాహుల్




ఢిల్లి : నీట్ రద్దుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చెబుతున్న అమృత కాలం యువత పాలిట విషంగా మారిపోయిందని అన్నారు. నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో తండ్రులు అప్పులు చేసి పిల్లలను చదివించారని, తల్లులు నగలమ్మి కోచింగ్ ఫీజులు కట్టారని రాహుల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తమ పిల్లలు నీట్ కోచింగ్ ఖర్చు భరించడం కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేశారని, కానీ ప్రతిఫలంగా వారికి పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా రంగంలో అవినీతి ఎదురవుతున్నాయని అన్నారు. లక్షల మంది పిల్లలు రాత్రింబవళ్లు నిద్రలేకుండా చదివారన్న ఆయన, ప్రభుత్వ వైఫల్యం వల్ల విద్యార్థులు దారుణంగా నష్టపోతున్నారని విమర్శించారు. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదని, తీవ్రమైన నేరమని మండిపడ్డారు.

## గౌహతిలో కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు, లోకేష్ భేటీ





- అసోం సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన నేతలు
- గడ్కరీని 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించిన లోకేష్
- ఏపీలో జరుగుతున్న పనులను గడ్కరీ ప్రశంసించారని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గౌహతిలో

## అగ్నిమాపక శాఖలో ఖాళీల భర్తీకి
# హోంమంత్రి ఆదేశాలు

- అగ్నిమాపక శాఖ పనితీరుపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.
- ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు.




అమరావతి, మే 12: అగ్నిమాపక శాఖ పనితీరుపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత (ఎశీఎవ వీఱఅఱర్‌వతీ ఝఅస్త్రుశ్రీఝజూబఎఱ ాఅఫ్ష్ఘు) సచివాలయంలో ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. మిగతా..2లో

## ఆ వరి రకాలు సాగు చేయొద్దు
# రైతులకు మంత్రి నాదెండ్ల విజ్ఞప్తి




- సాధారణంగా ధాన్యంలో నూకల శాతం 25 లోపు ఉండాలి
- పీఆర్ 126, 1010 రకాల్లో 56 శాతానికి మించి నూకలు
- కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న మంత్రి నాదెండ్ల

అమరావతి: వచ్చే సీజన్ నుంచి పీఆర్ 126, 1010 వంటి వరి రకాలను రైతులు సాగు చేయొద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. సాధారణంగా ధాన్యంలో నూకల శాతం 25 లోపు ఉండాలి కానీ పీఆర్ 126, 1010 రకాల్లో 56 శాతానికి

మొదటి పేజి తరువాయి

## గౌహతిలో కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు, లోకేష్ భేటీ

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అసోం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన వీరు, గౌహతి విమానాశ్రయంలో గడ్కరీని కలిశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా' అని అభివర్ణించిన లోకేష్, ఆయనను కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జాతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో గడ్కరీ చూపిస్తున్న ఉత్సాహం తమందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాన్ని వేగంగా, బలంగా నిర్మించాలన్న ఆయన తపన అమోఘమని కొనియాడారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గడ్కరీ ప్రశంసించారని లోకేష్ వెల్లడించారు. ఏపీలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు నిర్మించేందుకు తాము చేస్తున్న కృషికి ఆయన ప్రోత్సాహం ఎంతో విలువైనదని లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ భేటీలో చంద్రబాబు, గడ్కరీ పలు అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలతో ఐదు గంటలుగా కొనసాగుతున్న కేసీఆర్ భేటీ

సుదీర్ఘ చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చిస్తున్నారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

## పెండింగ్ డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళ రెండో రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. రెండో విడతకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కోసం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి తెలిపారు.

## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ఈరోజు (మంగళవారం) గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు.

### మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవు..

పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు.

### పారదర్శకంగా విచారణ..

'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తిమంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు

కామారెడ్డిలో రైల్‌రోకో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించడం, నిబంధనలను ఉల్లంఘించడం వంటి కారణాలతో ఆమెతో పాటు మరో 12 మందిపై రైల్వే యాక్ట్‌లోని యూ/సెక్షన్ 147, 74(ఏ) కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు కవితకు సమన్లు జారీ చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది.

## ఏపీకి 10, తెలంగాణకు 22 టీఎంసీలు కృష్ణా జలాలపై కేఆర్ఎంబీ కీలక నిర్ణయం

ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీలు వాడుకునేందుకు కేఆర్ఎంబీ అనుమతించింది. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు అంగీకారం కుదిరింది. ఆగస్టు 15 వరకు కోటా: సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల నీటిని కేటాయించగా, తెలంగాణకు సాగర్ నుంచి 16 టీఎంసీలు, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల చొప్పున మొత్తం 22 టీఎంసీలను వినియోగించుకునేందుకు కేఆర్ఎంబీ అనుమతించింది. సమావేశంలో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీ నర్సింహమూర్తి పాల్గొన్నారు. 'ఏపీ ఇప్పటికే ఎక్కువ వాడుకుంది' – తెలంగాణ: సమావేశంలో తెలంగాణ అధికారులు ఏపీ ఇప్పటికే ఎక్కువ నీటిని వాడుకుందని ప్రస్తావించారు. సాగర్‌లో ఏపీకి 10 టీఎంసీలు పోగా మిగిలిన మొత్తం నీరు తమకే చెందుతుందని స్పష్టం చేశారు. అయితే తాగునీటి అవసరాల దృష్ట్యా ఇరు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 14న మళ్లీ భేటీ: త్రిసభ్య కమిటీ సమావేశం సాఫీగా సాగిందని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 'ఆగస్టు 15 వరకు ఏపీ నీటి అవసరాల కోసం 10 టీఎంసీలు, తెలంగాణకు శ్రీశైలం నుంచి 6, సాగర్ నుంచి 16 టీఎంసీలు వినియోగించుకోవచ్చు' అని ఆయన ప్రకటించారు. ఈ నెల 14న జరిగే బోర్డు సమావేశంలో మిగిలిన అంశాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. సాగునీటి విడుదల, ఇన్‌ఫ్లోలపై అప్పుడు సమీక్షించనున్నారు.

## సీబీఐ దర్యాప్తునకు ఆదేశం- త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్న ఎన్ టీఏ

మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష రద్దు చేయాలని ఎన్ టీఏ నిర్ణయం– చెల్లించిన ఫీజు రీఫండ్– సీబీఐ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడి

ఢిల్లీ : నీట్ ప్రశ్నాపత్రం లీక్, పరీక్ష నిర్వహణలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష మళ్లీ నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ) నిర్ణయించింది. త్వరలోనే నీట్ యూజీ పరీక్ష తేదీలు ప్రకటిస్తామని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, సీబీఐ విచారణకు ఆదేశించింది పరీక్ష నిర్వహణలో పారదర్శకతను కాపాడటానికి, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్ డీఏ వెల్లడించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసు విభాగాల నుంచి అందిన నివేదికల ఆధారంగా పరీక్షా ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు తెలిపింది. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నట్లు నిర్ధారణ కావడం వల్ల పాత పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఫీజు రీఫండ్– త్వరలోనే కొత్త తేదీలు

విద్యార్థులకు ఊరటనిచ్చేలా ఇప్పటికే చెల్లించిన పరీక్ష ఫీజును తిరిగి రీఫండ్ చేయనున్నారు. మళ్లీ నిర్వహించే పరీక్ష కోసం విద్యార్థులు ఎలాంటి అదనపు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎన్ టీఏ తన సొంత వనరులతోనే ఈ పరీక్షను నిర్వహించనుంది. రీ–ఎగ్జామ్ తేదీలు, కొత్త అడ్మిట్ కార్డుల వివరాలను త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రకటిస్తారు. పరీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్ టీఏ, వ్యవస్థపై నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఈ నిర్ణయం తప్పలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది.

సీబీఐ దర్యాప్తు

మరోవైపు నీట్ పరీక్షలో తలెత్తిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించింది. సీబీఐ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఎన్‌టీఏ తెలిపింది. అందుకు అవసరమైన అన్ని రికార్డులు, పత్రాలు, సమాచారాన్ని అందిస్తామని పేర్కొంది.

# ఆ వరి రకాలు సాగు చేయొద్దు - రైతులకు మంత్రి నాదెండ్ల విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి



మించి నూకలు వస్తున్నాయని విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల కొనుగోలులో రైతులకు, మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గోనె సంచులపై ఢిల్లీలో చర్చ: ఎక్కువ దిగుబడి వస్తుందనే ఉద్దేశ్యంతో గత రెండేళ్లుగా ఈ రకాలను తక్కువ చేస్తున్నామన్నారు. అయినా పండించిన రైతులు ఇబ్బంది పడకూడదని తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ వరి రకాలను సాగు చేసి సహకరించాలని కోరారు. గోనె సంచులకు ప్రత్యామ్నాయంపై సోమవారం ఢిల్లీలో కేంద్ర అధికారులతో చర్చించనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో గన్నీ సంచుల కొరత లేదని 4 కోట్ల సంచులు అవసరం ఉండగా, ముందస్తుగా 8.93 కోట్ల సంచులు సిద్ధం చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్ని విధాలా మేలు జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థల నిర్వీర్యం వల్ల రైతులు పడిన కష్టాలు గుర్తించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనేక విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు' ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ వేగంగా సాగుతోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంతో పోలిస్తే 57%, గత ఏడాదితో పోలిస్తే 18% అదనంగా ధాన్యం సేకరించాం. ఇప్పటివరకు 19.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాం' – నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ మంత్రి 24 గంటల్లోనే ఖాతాల్లో నగదు: ఖరీఫ్‌లో 48,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.11,550 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ధాన్యం కొన్న 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు 1.90 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. కేంద్రం ఇచ్చిన లక్ష్యం కంటే అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు చర్యలు తీసుకున్నామని, కేంద్రం కూడా అదనంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కొనుగోలుకు అంగీకరించిందని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో టార్గెట్ పెంపు: ఎన్టీఆర్ జిల్లాలో అంచనాలకు మించి దిగుబడి రావడంతో కొంత గందరగోళం ఏర్పడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా టార్గెట్‌ను మరో 30 వేల మెట్రిక్ టన్నులు పెంచి 1.50 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చామన్నారు. జిల్లాలో 25 మిల్లులు ఉంటే, బ్రోకన్ రైస్ చేసేవి 5 మాత్రమే ఉన్నాయని, అందుకే ఇతర జిల్లాల మిల్లులకు కూడా ధాన్యం పంపే వెసులుబాటు కల్పించామన్నారు. ధాన్యం రవాణాకు 18 వేల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేశామని, జిల్లా కలెక్టర్లకు రూ.50 లక్షల చొప్పున నిధులు ఇచ్చామని చెప్పారు. ఇంధనం, గ్యాస్‌పై సమీక్ష: రాష్ట్రంలో ఇంధన సరఫరాపై నిరంతర సమీక్ష చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయాన్ని వారానికి కాకుండా నాలుగు రోజులకు తగ్గించాలని చమురు కంపెనీలను ఆదేశించామని, రోజుకు 1.83 లక్షల డెలివరీలు జరుగుతున్నాయన్నారు. వాణిజ్య సిలెండర్ల ధర పెరిగినందున మళ్లించేందుకు ప్రయత్నించిన ఏడు ఏజెన్సీలపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వల కొరత లేదని, డీజిల్ 21 రోజులకు సరిపడా ఉందన్నారు.

# అగ్నిమాపక శాఖలో ఖాళీల భర్తీకి హోంమంత్రి ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి ఫైర్‌స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు.

### ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలి..

లైసెన్స్ పొడిగింపులకు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని హోంమంత్రి అనిత సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ఫైర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.



# ప్రధాని అమృత్ కాలం దేశానికి విషంగా మారింది'- నీట్ రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్

మొదటి పేజి తరువాయి

ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న కాంగ్రెస్ అగ్రనేత, చేయని తప్పుకు విద్యార్థులు మాత్రం శిక్ష అనుభవిస్తూనే ఉన్నారని దుయ్యబట్టారు. "నీట్ 2026 పరీక్షను రద్దు చేశారు. 22 లక్షలకు పైగా విద్యార్థుల కఠోర శ్రమ, త్యాగాలు, కలలను ఈ అవినీతి బీజేపీ ప్రభుత్వం నాశనం చేసింది. కొందరు తండ్రులు అప్పులు చేశారు. మరి కొందరు తల్లులు తమ నగలు అమ్ముకున్నారు. లక్షలాది మంది పిల్లలు రాత్రంతా మేల్కొని చదువుకున్నారు. దానికి ప్రతిఫలంగా వారికి పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యారంగంలో వ్యవస్థీకృత అవినీతి ఎదురయ్యాయి. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదు. ఇది యువత భవిష్యత్తుపై చేసిన నేరం. ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా తప్పించుకుంటుండగా, నిజాయితీపరులైన విద్యార్థులు మాత్రం శిక్షను అనుభవిస్తున్నారు. ఇప్పుడు లక్షలాది మంది విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థిక భారాన్ని భరించనున్నారు. ఒకరి తలరాతను కష్టంతో కాకుండా డబ్బు, పలుకుబడితో నిర్ణయిస్తుంటే ఇక చదువుకు అర్థం ఏముంటుంది? ప్రధానమంత్రి అమృత యుగం దేశానికి విష యుగంగా మారింది."



రాహుల్ గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత

'లోపభూయిష్టమైన వ్యవస్థతో ప్రభుత్వం విద్యార్థులను శిక్షిస్తోంది' మరోవైపు నీట్ రద్దుపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లోపభూయిష్టమైన వ్యవస్థతో ప్రభుత్వం విద్యార్థులను శిక్షిస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేంద్రంపై విరుచుకుపడ్డారు. "పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నీట్ -యూజీ 2026 పరీక్ష మరోసారి రద్దయింది. రేయింబవళ్లు కష్టపడి చదువుకున్న లక్షలాది మంది విద్యార్థులు, పూర్తిగా లోపభూయిష్టమైన వ్యవస్థ కారణంగా శిక్షకు గురవుతున్నారు. ఏటా అదే కుంభకోణం, అవే సాకులు, అదే వేదన. ఈ విద్యార్థుల భవిష్యత్తును ఎవరు నాశనం చేశారు? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అవినీతి, అసమర్థత కారణంగా ఇంకెంతమంది యువ మేధావులు ఒత్తిడి, మానసిక వేదనను అనుభవించాల్సి వస్తుంది? నిష్పక్షపాతంగా వైద్య ప్రవేశ పరీక్షను నిర్వహించలేని ఒక దేశం, ఇతరులకు 'నవ భారతం' గురించి నీతులు చెప్పలేదు. లోపభూయిష్టమైన వ్యవస్థ. లోపభూయిష్టమైన జవాబుదారీతనం. లోపభూయిష్టమైన ప్రధాని." అని మాణికం ఠాగూర్ మండిపడ్డారు.

### నీట్ ను రద్దు చేసిన ఎన్ టీఏ

అంతకుముందు నీట్ యూజీ–2026 పరీక్ష రద్దు చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) వెల్లడించింది. మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు తేలగా పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న చీూా, త్వరలో తేదీలు ప్రకటిస్తామని తెలిపింది. మరోవైపు ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం జదీ× విచారణకు ఆదేశించింది. చీూా లెక్కల ప్రకారం, భారత్ లోని 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాలను కలిపి సుమారు 5,400కు పైగా కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. దీనికి దాదాపు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

# శబరిమల ఆచారాల్లో సంస్కరణ కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం

మొదటి పేజి తరువాయి



దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటిస్తున్న మత స్వేచ్ఛ పరిధి, విస్తృతికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బీ వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చిలతో కూడిన 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

### రుతుక్రమ వయసే అసలు సమస్య

ఈ కేసులో కొన్ని పక్షాల తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది విజయ్ హన్సరియా కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల ఆలయం విషయంలో మహిళలపై ఆంక్షలు విధించడానికి గల ముఖ్య కారణం వారి రుతుక్రమ వయసేనని అన్నారు. "నన్ను ఒక 10 ఏళ్ల బాలికగా పరిగణించండి. నేను కుటుంబంతో కలిసి ఆలయానికి వెళ్తున్నాను. రుతుక్రమం వయసొచ్చిన తర్వాత నేను ఆలయానికి వెళ్లడం నిషిద్ధం" అని హన్సరియా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు పదేళ్ల వయసులో ఆలయంలోకి ప్రవేశించడాన్ని నిషిద్ధంగా భావిస్తే అది నిషిద్ధమే. అలా భావించకపోతే ఏదీ కాదు. మీరు దానిని ఎలా చూస్తారన్నదే ప్రశ్న. ఒక భక్తుడు, భక్తుడు కానివారు దానిని ఎలా చూస్తారన్నదే దానిపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమ మనస్సాక్షిని అనుసరించాలి" అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. తాను ఒక భక్తుడినే అయినా, కొందరు శబరిమల ఆలయంలోకి రుతుక్రమం అయ్యే మహిళలు ప్రవేశించడం నిషిద్ధమని అంటారని సీనియర్ అడ్వకేట్ విజయ్ హన్సరియా సుప్రీంకోర్టుకు తెలియజేశారు. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని తన మనస్సాక్షి నిషిద్ధంగా గానీ, కళంకంగా గానీ పరిగణించదని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం రూపొందించిన రాష్ట్ర చట్టాన్ని, అది మతపరమైన ఆచారాలను ప్రభావితం చేస్తుందన్న ఏకైక కారణంతో కొట్టివేయకుండా సమర్థించాలని సుప్రీంకోర్టును కోరారు. "ఇది ఒక మతపరమైన ఆచారం. దీనికి సామాజిక సంస్కరణ అవసరం. అయినప్పటికీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 2(బి) కింద ఒక చట్టం చేసినప్పటికీ అది ఒక ఆవశ్యక మతపరమైన ఆచారం అనే కారణంతో ఆ చట్టాన్ని కొట్టివేయలేం. ఎందుకంటే ఆర్టికల్ 26 (బి), ఆర్టికల్ 25 (1)తో పాటు ఆర్టికల్ 26ను కూడా ఆ ఆచారం అధిగమిస్తుంది" అని విజయ్ హన్సరియా తెలిపారు.

### సీజేఐ కీలక వ్యాఖ్యలు

ఉదాహరణకు, ఏదైనా రాష్ట్రం అన్ని వయసుల మహిళలను ఆలయంలోకి ప్రవేశాన్ని అనుమతిస్తూ చట్టం చేస్తే అది ఆర్టికల్ 26 (బి)ని ఉల్లంఘిస్తోందనే కారణంతో ఆ చట్టాన్ని కొట్టివేయవచ్చా? అని హన్సరియా సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సమాధానమిచ్చారు. అలాంటప్పుడు భవిష్యత్తులో న్యాయస్థానాలు తీర్పు వెలువరించడానికి సంకోచిస్తాయని అభిప్రాయపడ్డారు. "ఈ దేశ ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారా శబరిమలలో మహిళల ప్రవేశంపై ఆంక్షల సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ఏకతాటిపైకి వచ్చినట్లైతే న్యాయస్థానం దానిని ఒక సామాజిక సంస్కరణగా అంగీకరిస్తుంది. కానీ అది ప్రజల కోరికలకు, అభీష్టానికి వ్యతిరేకంగా ఉంటే న్యాయస్థానం జోక్యం చేసుకుంటుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.


# బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆ పార్టీ అధినేత టీటీవీ దినకరన్ వెల్లడించారు. అధికార టీవీకే పార్టీకి ఏకపక్షంగా మద్దతు తెలిపి, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు పార్టీలోని అన్ని పదవుల నుంచి, ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు వివరించారు. అతడి విజయం కోసం పని చేసిన కార్యకర్తలు, నమ్మకంతో ఓటు వేసిన ప్రజలకు కామరాజ్ ద్రోహం చేశాడని విమర్శించారు. అసెంబ్లీలో సీఎం విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి కామరాజ్ మద్దతు ప్రకటించిన కొన్ని గంటలకే ఏఎంఎంకే అధినేత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

### జ్యోతిష్యుడికి కీలక పదవి

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన ఆస్థాన జ్యోతిష్యుడికి ప్రభుత్వంలో కీలక పదవిని కట్టబెట్టారు. రాధన్ పండిట్ వెట్రివేల్‌ను ముఖ్యమంత్రి రాజకీయ వ్యవహారాలకు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. విజయ్ ముఖ్యమైన పనులను చేపట్టే ముందు వెట్రివేల్‌ను సంప్రదిస్తారని తెలుస్తోంది. ఇటీవల మే 10న మధ్యాహ్నం 3 గంటల 45 నిమిషాలకు ప్రమాణ స్వీకారం అనుకున్నప్పటికీ వెట్రివేల్ సూచనతో ముహూర్తాన్ని ఉదయం 10 గంటలకు విజయ్ మార్చుకోవడం విశేషం. తమిళ రాజకీయాల్లో చాలా కాలం నుంచి వెట్రివేల్ చక్రం తిప్పుతున్నారు. దివంగత సీఎం జయలలిత సైతం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఈయననే సంప్రదించేవారని రాజకీయ వర్గాల్లో ప్రతీతి. బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే, అన్నా డీఎంకే నేతలకు ఈయన ఆస్థాన జ్యోతిష్యుడిగా మారారు. ఎన్నికలకు చాలాకాలం ముందే విజయ్ జాతకాన్ని విశ్లేషించిన వెట్రివేల్, ఆయనకు రాజకీయాల్లో అదృష్టం కలిసివస్తుందని జోస్యం చెప్పినట్లు తెలిసింది.



### ప్రజలకు ఇబ్బంది కలిగించేవారిపై కఠిన చర్యలు: టీవీకే

మరోవైపు ప్రజలకు అసౌకర్యం కలిగించేలా లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో పార్టీల బ్యానర్లు పెట్టడాన్ని నిషేధిస్తున్నట్లు అధికార టీవీకే పార్టీ నిర్ణయించింది. ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కార్యకర్తలకు వార్నింగ్ ఇచ్చింది. పార్టీ ప్రచారాల గురించి కాకుండా, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది.

వార్త నిర్భయం
బుధవారం 13 మే 2026

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘున్న అభయస్తం ద్వారా చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం.




ఏదుల మండలం మే 12( వార్త నిర్భయం)
ఏదుల మండలం గొల్లపల్లి గ్రామం
బంకల బొందయ్య 50 సంవత్సరాలు ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని.కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ సంతోషమ్మ కృష్ణయ్య ఉమ్మడి మండలాల ఇంచార్జ్ మంద సత్యశీల రెడ్డి తెలియజేశారు ఆయన

### ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి

అభయస్తం ద్వారా చనిపోయినబంకల బొందయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందికార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోషమ్మ కృష్ణయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూపల్లి బాస్కర్ రావు చిర్క పల్లి సర్పంచ్ పౌడల రవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ ఉపసర్పంచ్ ఎండి. రసిద్ జూపల్లి నిరంజన్ రావు దొడ్ల కాసిం దౌడ వెంటయ్య బోయ లక్ష్మయ్య పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా ఆంజనేయ స్వామివారికి పూజలు చేసిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్




వడ్డేపల్లిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామివారికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు

### బాలసముద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో...

హనుమాన్ జయంతి సందర్భంగా బాలసముద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ .


## అంగన్వాడీ టీచర్లకు 5జి ఫోన్ల పంపిణీ





జడ్చర్ల మే12 వార్త నిర్భయం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచన మేరకు జడ్చర్ల పట్టణ కేంద్రంలో చర్ల పల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్లకు పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా 5జి ఫోన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ సీడీపీఓ శోభారాణి 183, 184, 185, 186 బూత్ లెవెల్ ఆఫీసర్లకు మరియు చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ జోగు లక్ష్మమ్మ చేతుల మీదుగా 5జి ఫోన్లను పంపిణీ చేశారు. ఈ పంపిణీ ద్వారా అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రిపోర్టింగ్, డేటా ఎంట్రీ తదితర పనులు సులభతరం కానున్నాయి. డిజిటల్ పరిపాలన వైపు మరో ముందడుగుగా ప్రభుత్వం ఈ చర్యను చేపట్టింది. ఈ కార్యక్రమంలో చాగంటి రఘు,పాషా, రాము, అమర్, ఫక్రుద్దీన్ బాబా మరియు చర్లపల్లి గ్రామ నాయకులు వేంకట్ రమణ, అనిల్ కుమార్ గౌడ్,పాల్గొన్నారు.అంగన్వాడీ టీచర్లు, స్థానిక కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘరెడ్డి.ఆదేశాల మేరకు



ఏదుల మండలం మే 12 (వార్త నిర్భయం )ఈరోజు ఏదుల మండలం గొల్లపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ వాడల పర్వతాలు ఏదుల మండల ఆర్ ఐ ఏపీ ఎం. అగ్రికల్చర్ ఏ ఈ ఓ ఫిరోజ్ గొల్లపల్లి గ్రామ సర్పంచ్ సంతోషమ్మ కృష్ణయ్య ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు జె. బాస్కర్ రావు చిర్కపల్లి గ్రామ సర్పంచ్ పౌడల రవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జె.మల్లేష్ దొడ్ల కాసిమ్ గ్రామ వార్డ్ సభ్యులు మహిళలు రైతులు పాల్గొన్నారు

# పదవి పోయినా ప్రజలకు దూరం కాని నేత..

**జడ్చర్లలో మారని లక్ష్మారెడ్డి ప్రజాసేవ**
**ఓటమి తర్వాతా నియోజకవర్గంలో నిరంతరం అందుబాటులో ఉండటం**
**10 ఎకరాల భూమిని నిరుపేద దళితులకు దానం**
**కేసీఆర్ కిట్, 100 పడకల ఆసుపత్రి, సెజ్ ఏర్పాటులో కీలక పాత్ర**
**సర్పంచ్ నుంచి మంత్రి వరకు మచ్చలేని ప్రస్థానం**







జడ్చర్ల, మే 12 (వార్త నిర్భయం): ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత నియోజకవర్గానికి దూరమయ్యే నాయకుల మధ్య, ప్రజలతోనే ఉంటూ ఆపన్న హస్తం అందిస్తున్న నేతగా మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా నిలుస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జడ్చర్లలో ఓటమి చెందినా, ఆయన పట్టు వదలకుండా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. పెళ్లి, శుభకార్యం, మరణం, రైతుల సమస్యలు.. ఏ సందర్భమైనా సరే ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షాన నిలబడుతున్నారు.గత కొద్ది రోజుల క్రితం జడ్చర్ల పత్తి మార్కెట్ ఎదుట మక్కల కొనుగోలులో జాప్యంపై రైతులు రోడ్డెక్కారు. ఆ ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపిన లక్ష్మారెడ్డి, జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "మక్కల కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యమే ఇందుకు కారణం" అని ఆయన స్పష్టం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట్ మండలం అవంచ గ్రామ సర్పంచ్‌గా రాజకీయ జీవితం ప్రారంభించిన లక్ష్మారెడ్డి, కింది స్థాయి నుంచి ఎదిగిన నేతగా గుర్తింపు పొందారు.2004లో తొలిసారి జడ్చర్ల ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపుతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఆదర్శం చాటారు. 2014, 2018లో వరుసగా గెలిచి కేసీఆర్ తొలి క్యాబినెట్‌లో విద్యుత్, వైద్యశాఖ మంత్రిగా పనిచేశారు.మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేసి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారు. సర్పంచ్‌గా ఉన్నప్పుడే 10 ఎకరాల స్వంత భూమిని 5 మంది నిరుపేద దళితులకు దానం చేసి మానవత్వం చాటుకున్నారు. జడ్చర్లలో చెరువు అభివృద్ధికి స్వంత పట్టా భూమిని ప్రభుత్వానికి ఇచ్చారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్వంత డబ్బులతో భూమి కొనుగోలు చేసి శంకుస్థాపన చేయించారు. నేడు ఆసుపత్రి వేలాది మందికి వైద్యసేవలు అందిస్తోంది.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఉదండాపూర్ రిజర్వాయర్ భూసేకరణలో కీలక పాత్ర పోషించారు. 2004లోనే జడ్చర్లలో సెజ్ ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది.ఓటమి తర్వాత కూడా బీఆర్ఎస్ క్యాడర్ పార్టీ మారకుండా లక్ష్మారెడ్డి వెంటే నిలిచింది. "పదవి ముఖ్యం కాదు, ప్రజలే ముఖ్యం" అనే ఆయన మాటను కార్యకర్తలు నమ్ముతున్నారు. ఎవరికి కష్టం వచ్చినా, నిరుపేదల వివాహాలకు, అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నేనున్నాననే భరోసా ఇస్తున్నారు.పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండే నేతగా లక్ష్మారెడ్డి జడ్చర్లలో చెరగని ముద్ర వేశారు. అందుకే ఆయనకు ఇప్పటికీ ప్రజల్లో ఆదరణ తగ్గలేదు

# అభివృద్ధి, ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యులు**

జడ్చర్ల మే12 వార్త నిర్భయం
జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల ఆకర్షితులై జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పోలేపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు సల్మాన్, యాదయ్య, అనూష శివ, ఎరుకలి కర్రెమ్మ, పానుగంటి రమేష్, జ్యోతి, శంకర్ నాయక్, సరిత, చంద్రమౌళి తదితరులు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్,బుక్క వేంకటేశ్,



సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ గౌడ్,పోలెపల్లి గ్రామ సర్పంచ్ శ్రీశైలం, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉదండాపూర్ భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**





జడ్చర్ల మే12 వార్త నిర్భయం
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉదండాపూర్ భూనిర్వాసితుల ఆర్ ౼ ఆర్ ప్యాకేజ్ మరియు జడ్చర్ల మిషన్ భగీరథ నీటి సరఫరా అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కుష్బు గుప్తా తో కలిసి అధికారులతో భూనిర్వాసితులకు అందాల్సిన పునరావాసం, పరిహారం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆర్ ౼ ఆర్ ప్యాకేజ్‌ను అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూనిర్వాసితుల సమస్యలను సానుభూతితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.అనంతరం జడ్చర్ల నియోజకవర్గంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలు, తండాలు, కాలనీలకు తాగునీటి సరఫరా నిరంతరాయంగా అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా పైప్‌లైన్ సమస్యలు, మోటార్ లోపాలు లేదా నీటి సరఫరాలో అంతరాయం ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ ఏదుల ఎర్రగట్టు పై. వెలిసిన వీరాంజనేయ స్వామి హనుమాన్ దీక్ష జయంతి శుభాకాంక్షలు

**హనుమాన్ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కె జయరాం స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శుభాకాంక్షలు**





ఏదుల మండలం మే 12(వార్త నిర్భయం)
ఏదుల మండలం.ఎర్రగట్టుపై వెలిసిన వీరాంజనేయ. స్వామి.కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జయంతి శుభాకాంక్షలు. ఆలయ ధర్మకర్త మొగిలి మశన్న జయంతి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గ్రామ పెద్దలు కాటముని.పరశురాం యాదవ్ సర్పంచ్ ఉప సర్పంచ్ శేసిరెడ్డి మాజీఉపసర్పంచ్ ఆంజనేయులు. మాజీ సర్పంచ్ దంపతులు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్నం సుఖేందర్ రెడ్డి.కాటమొని నరసింహ యాదవ్ . పాల్గొనడం జరిగింది.ఏదుల ఎర్రగట్టు పై వెలిసిన వీరాంజనేయ స్వామి కృపకు సకల సంపదలు కలగాలని ఆ భగవంతుని యొక్క కోరిక ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ యొక్క విజ్ఞప్తి.భక్తి, బలం, ధైర్యం, సేవా భావానికి ప్రతీక అయిన శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఇంటా వెల్లివిరియాలి.శ్రీ రాముడిపై అచంచల భక్తితో ధర్మ రక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన హనుమంతుడు మనందరికీ ఆదర్శం.ఈ పవిత్రమైన హనుమాన్ జయంతి సందర్భంగామీ కుటుంబానికి ఆయురారోగ్యాలు, విజయాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నాం. శ్రీ రాముడు హనుమంతుడు భక్తి మరియు ధర్మానికి చిరస్థాయి ఉదాహరణ.రామాయణంలో శ్రీ రాముడు ధర్మానికి ప్రతీక అయితే,హనుమంతుడు భక్తికి, సేవకు, నిబద్ధతకు ప్రతిరూపం.సీతమ్మను వెతికేందుకు సముద్రాన్ని దాటిన ధైర్యం,లంకను దహనంచేసిన.పరాక్రమం,లక్ష్మణుడి ప్రాణాల కోసం సంజీవని పర్వతాన్ని మోసుకొచ్చిన సేవాభావం.ఇవి అన్నీ హనుమంతుడి అచంచల భక్తికి నిదర్శనాలు.శ్రీ రాముడు కూడా హనుమంతుడి విశ్వాసాన్ని, నిజాయితీని అత్యంత గౌరవించారు.అందుకే "భక్తుడు భగవంతుడు" అనుబంధానికి శ్రీ రాముడు, హనుమంతుడు చిరస్థాయిగా నిలిచిపోయారు.మన జీవితంలో కూడాధర్మం, నిజాయితీ, సేవాభావం, దేశభక్తి ఉంటే.ప్రతి మనిషి విజయపథంలో ముందుకు రావాలి. జైశ్రీరామ్ జై హనుమాన్ జై భజరంగబలి

# ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు.

**శోభాయాత్రతో మార్మోగిన పురవీధులు.**

**పంచామృత అభిషేకం, గోమాత పూజ,**

**విశేష భజన, అన్నప్రసాద వితరణ.**

**శ్రీ హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు**

వనపర్తి బ్యూరో మే 13 (వార్త నిర్భయం)వైశాఖ బహుళ దశమి, మంగళవారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ పాండురంగ స్వామి వారికి పంచామృత అభిషేకం, గోమాత పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, అలంకారం నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా స్వామివారి సేవ జరిగింది. పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో విశేష భజన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ హనుమాన్ శోభాయాత్రను పురవీధుల గుండా నిర్వహించారు. భజనలు, భక్తి గీతాలతో వీధులన్నీ మార్మోగాయి. ఈ కార్యక్రమాన్ని శ్రీ హనుమాన్ సేవాసమితి సభ్యులు రవి, శివ, మహేష్, కురుమూర్తి, నరసింహ, వెంకటేష్, భాస్కర్, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ



మార్కెట్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు శ్రీ నర్సింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారికి మహా మంగళహారతి, నివేదన సమర్పించారు.

# శ్రీ వేదాంత భజన మందిరంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

సూర్యాపేట బ్యూరో మే 12 వార్త నిర్భయం శ్రీ వేదాంత భజన మందిరం బొడ్రాయి బజార్ సూర్యాపేట నందు మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ క్షేత్ర పాలక అభయాంజనేయ స్వామి వారి కి ఆలయ ప్రధాన అర్చకులు దరూరి సింగరాచార్యులు ఆద్వర్యం లో మంగళవారం నాడు ఉదయం 41 పర్యాయములు భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణము, పంచామృత అభిషేకం, హనుమత్ ధ్వజం ఆవిష్కరణను భక్తుల హర్షధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి అష్టోత్తర శతనామావళి 1116 తమలపాకు లతో నిర్వహించి స్వామి వారి కి 12 రకాల ప్రసాదాలు నివేదన చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిచచారు. ఇట్టి కార్యక్రమములో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, బెల్లం పానకం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిర అద్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరకంటి రాజశేఖర్, కోశాదికారి సోమా అశోక్, సోమా సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, అంతటి దినేష్, శీలా శంకర్, ఓరుగంటి శేఖర్, కక్కిరేణి విజయ్, గిరి, అర్చకులు దరూరి రాఘవాచార్యులు మరియు భజన మందిర మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి





సూర్యాపేట బ్యూరో మే 12 వార్త నిర్భయం

సూర్యాపేట ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో, శాంతినగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినం ప్రజల్లో భక్తి, ధైర్యం, సేవాభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, భక్తాంజనేయ దేవాలయ చైర్మన్ కొత్త ఆంజనేయులు, ఈవో లక్ష్మణరావు, శాంతినగర్ ఆలయ చైర్మన్ కొత్త పవన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలగాని బాలు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,మద్దెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ

సూర్యాపేట బ్యూరో మే 12 వార్త నిర్భయం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ కొత్త ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు, భక్తులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మణ్ రావు, అర్చకులు దరూరి రామానుజాచార్యులు, దరూరి శ్రీధరాచార్యులు, దరూరి పవన్ కుమార్ ఆచార్యులు, దరూరి శ్రీనాధచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని ప్రారంభించిన టీపీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**బోనాలు, హారతులతో ఘన స్వాగతం..**

**గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ.**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి .**

హనుమకొండ, మే 12 (వార్త నిర్భయం). హనుమకొండ జిల్లా దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామం ఆదివారం రాజకీయ, ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న మహేష్ కుమార్ గౌడ్‌కు మహిళలు బోనాలు, హారతులతో స్వాగతం పలకగా యువకులు నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. గ్రామ పెద్దలు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని



అన్నారు అంతకుముందు మడికొండ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి టీపీసీ అధ్యక్షుడికి ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై గ్రామ అభివృద్ధి, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమం అనంతరం నాయకులు గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.

# ఆశ వర్కర్ల నెలకు 18.000 వేల రూపాయలు ఫిక్స్డ్ వేతనం కల్పించాలి

**ఆశ వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా**





హనుమకొండ జిల్లా మే 12 ( వార్త నిర్భయం )

ఈరోజు వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ వారి నివాసంలో ఐఎన్టీయూసీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా కలిసి ఆశా వర్కర్ల సమస్యలను వివరించడం జరిగిందిగత నాలుగు నెలలుగా హర్షవర్కర్లకు వేతనాలు ఆలస్యంగా అందుతున్న విషయాన్ని అలాగే ఆశా వర్కర్ల వేతన పెంపు అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందిఅదేవిధంగా ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి కి అందజేశారు సంఘాలకు అచితంగా ఆశ వర్కర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కూడా కోరారు



## విద్యానగర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

సూర్యాపేట బ్యూరో మే 12 వార్త నిర్భయం

సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి ఆంజనేయ, అయ్యప్ప స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ స్వామి వారికి పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరిపించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనంతుల గణేష్, రామలింగయ్య, అనంతుల సూర్యనారాయణ, అనంతుల సందీప్ కుమార్, అనంతుల దుర్గ ప్రసాద్, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పసిడి, వెండి ప్రియులకు బిగ్ షాక్!

## సుంకాలు భారీగా పెంచేసిన కేంద్ర ప్రభుత్వం




కేంద్రం బంగారం, వెండి దిగుమతి సుంకాన్ని 6 శాతం నుండి 15 శాతానికి పెంచింది. విదేశీ మారక నిల్వల ఒత్తిడి తగ్గించడం, రూపాయికి మద్దతు ఇవ్వడమే లక్ష్యం. ఈ పెంపుతో దేశీయంగా బంగారం, వెండి ధరలు పెరుగుతాయి. జ్యువెలరీ పరిశ్రమ స్మగ్లింగ్ పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. భారత్‌లో బంగారం, వెండి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశీ మారక నిల్వలపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకు గాను బంగారం, వెండి దిగుమతి సుంకాలను భారీగా పెంచుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజా నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త రేట్లు బుధవారం (మే 13, 2026) ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయి. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఇప్పటివరకు 6 శాతంగా ఉన్న బంగారం, వెండి దిగుమతి సుంకాన్ని 15 శాతానికి పెంచారు. ఇందులో 10 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీతో పాటు 5 శాతం అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్ (ఙూ×ణజ) ఉంటుంది. ఈ పెంపు కారణంగా దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేవలం బంగారం, వెండి మాత్రమే కాకుండా ప్లాటినం, అలాగే ఆభరణాల తయారీలో ఉపయోగించే హుక్స్, పిన్స్, స్క్రూ బ్యాక్స్ వంటి విడిభాగాలపై కూడా కొత్త పన్ను రేట్లు వర్తించనున్నాయి. దీంతో జువెలరీ తయారీ ఖర్చులు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. భారత్ ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం వినియోగ దేశం. దేశంలో వినియోగించే బంగారంలో ఎక్కువ భాగం దిగుమతుల ద్వారానే వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం సుమారు 71 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుందని నివేదికలు చెబుతున్నాయి. దీంతో విదేశీ మారక నిల్వలపై భారీ ఒత్తిడి పడుతోందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, రూపాయి విలువ బలహీనపడటం వంటి కారణాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దిగుమతులను తగ్గించడం ద్వారా కరెంట్ అకౌంట్ డెఫిసిట్‌ను నియంత్రించడం, రూపాయికి మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయ లక్ష్యమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ నిర్ణయంపై జువెలరీ రంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. భారీగా డ్యూటీలు పెంచడం వల్ల అక్రమ రవాణా మళ్లీ పెరిగే ప్రమాదం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. గతంలో కూడా దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్న సమయంలో స్మగ్లింగ్ పెరిగిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. ఇక సామాన్య వినియోగదారులపై కూడా దీని ప్రభావం పడనుంది. పెళ్లిళ్లు, పండుగల సీజన్‌కు ముందు బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి కొత్త ధరలు మరింత భారం కావచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో డిజిటల్ గోల్డ్, గోల్డ్ జుఖీలు, సావరిన్ గోల్డ్ బాండ్ల వంటి ప్రత్యామ్నాయాలపై ఆసక్తి పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.